## క్లుప్తంగా

### జంక్షన్ల అభివృద్ధికి చర్యలు



అభివృద్ధి నమూనాలు పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాలటౌన్:** మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నాలుగు జంక్షన్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. పట్టణంలోని ప్రతిపాదిత జంక్షన్లను శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్ బి.రాహుల్, ట్రెయినీ కలెక్టర్ పి.గౌతమి, ఐఎఫ్ఎస్ అధికారి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రగతిలో భాగంగా రూ. కోటితో ఐబీ చౌరస్తాలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం జంక్షన్ ఏర్పాటు, టీటీడీ కల్యాణ మండపం ప్రాంతంలో రూ. కోటితో ఫౌంటేన్, జంక్షన్ ఏర్పాటు, బెల్లంపల్లి చౌరస్తాలో రూ. కోటితో గౌతమబుద్ధ శిల్పాలు, జంక్షన్ ఏర్పాటు, లక్ష్మీటాకీస్ చౌరస్తాలో రూ. కోటితో 4 గుర్రాల శిల్పాలు జంక్షన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సుందరీకరణలో భాగంగా హమాలివాడ రైల్వే అండర్ బ్రిడ్జి, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతామన్నారు.

### గ్రంథాలయంలో ప్రారంభం



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

**మంచిర్యాలఅర్బన్:** జిల్లా కేంద్ర గ్రంథాలయం మంచిర్యాలలో చల్లటి నీటి కోసం ఏర్పాటుచేసిన ఫ్రీజర్‌ను ఎమ్మెల్యే దివాకర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. వేసవికాలం నేపథ్యంలో కూల్ వాటర్ అందించేందుకు రూ.45 వేలతో ఫ్రీజర్ ఏర్పాటు చేశారు. అనంతరం గ్రంథాలయంలో పాఠకులు, పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతో ముచ్చటించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.

### ఎస్‌హెచ్‌ఓ శంకరయ్య బాధ్యతల స్వీకరణ



శంకరయ్య

**బెల్లంపల్లి:** బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్‌హెచ్‌ఓ టి.శంకరయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రామగుండం కమిషనరేట్‌లో వీకెంట్ రిజర్వుడులో ఉన్న శంకరయ్యను బెల్లంపల్లి వన్‌టౌన్‌కు బదిలీ చేయగా, ఇప్పటివరకు ఇక్కడ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన ముస్క రాజును గతనెల 14న మంచిర్యాల సీఐగా బదిలీ చేశారు. రాజు స్థానంలో బదిలీ అయిన శంకరయ్య కాస్తా ఆలస్యంగానైన ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు వన్‌టౌన్ ఎస్సై, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేశారు.

### హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



విగ్రహ ప్రతిష్టాపనలో వైస్ ఎంపీపీ దంపతులు, అర్చకులు

**కోటపల్లి:** మండలంలోని వెలమపల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. వైస్ ఎంపీపీ వాల శ్రీనివాసరావు–శ్రీదేవి దంపతుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దేవనాథ రామనుజ జీయర్‌స్వామి, దుర్గాప్రసాద్ స్వామి వేదమంత్రోచ్ఛరణలతో శుక్రవారం విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వైస్ ఎంపీపీ దంపతులు అన్నదాన కార్యక్రమాలతోపాటు ప్రసాద వితరణ చేశారు.

### వీవో, ఓబీలకు శిక్షణ తరగతులు



మాట్లాడుతున్న శ్రీనివాస్

**బెల్లంపల్లి:** మండల పరిషత్ కార్యాలయంలో బెల్లంపల్లి మండల సమాఖ్య వార్షిక కార్యాచరణ ప్రణాళిక శిక్షణ తరగతులను శుక్రవారం నిర్వహించారు. అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో తొలి విడత కింద బెల్లంపల్లి మండలాన్ని మోడల్ మండలంగా ఎంపిక చేశామన్నారు. అన్ని గ్రామైఖ్య సంఘాల్లోని సభ్యులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. డీపీఎం స్వర్ణలత, ఏపీఎం శ్యామల, డీఎంజీ రాజన్న, సీసీలు సుందరేష్ రాజనాల, రామకృష్ణ, రాజేంద్రప్రసాద్, అంజలి, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, వీవోఏలు పాల్గొన్నారు.

# గ్యాస్‌ధర పెంపుపై బీఆర్‌ఎస్ నిరసన

- జిల్లా వ్యాప్తంగా రాస్తారోకోలు, ధర్నాలు



తాండూర్: కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

**మంచిర్యాలరూరల్(హాజీపూర్):** కేంద్రం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా శుక్రవారం నిరసన తెలిపారు. హాజీపూర్‌లో నాయకులు సిలిండర్లతో జాతీయ రహదారిపై అరగంటపాటు రాస్తారోకో చేపట్టారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జీవన్‌రావు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్, యువత అధ్యక్షుడు బాపు, ఉపాధ్యక్షుడు అలిశెట్టి కోటి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ శ్రీనివాసరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సర్పంచులు మహేందర్, శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్ పాల్గొన్నారు.

**నస్పూర్:** సీసీసీ కార్నర్ వద్ద జాతీయ రహదారిపై ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. కట్టెల పొయ్యిపై వంట చేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో సీసీసీ కార్నర్ నర్సయ్య భవన్ ఎదుట జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. మల్లయ్య, రాజేశ్వర్‌రావు, సన్నీగౌడ్ పాల్గొన్నారు.

**దండేపల్లి:** మేదరిపేట బస్టాప్ వద్ద కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నాయకులు నిరసన తెలిపారు. ఎంపీపీ శ్రీనివాస్, నడిపెల్లి ట్రస్టు చైర్మన్ విజిత్‌రావు, రైతుసమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, పీఏసీఎస్ చైర్మన్ లింగన్న, వైస్ ఎంపీపీ అనిల్, సర్పంచ్ లక్ష్మణ్, ఎంపీటీసీ రాజన్న, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, మాజీ ఎంపీపీ మల్లేశ్ పాల్గొన్నారు.

**చెన్నూర్:** స్థానిక అస్నాద్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ శ్రేణులు సిలిండర్‌కు ఉరివేసి నిరసన తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరాంలాల్‌గిల్డా, వైస్ చైర్మన్ నవాజ్, ఎంపీపీ బాపు, జెడ్పీటీసీ తిరుపతి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు అజ్గర్‌అలీ, ఏఎంసీ చైర్మన్ సమ్మయ్య, కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

**మందమర్రిరూరల్:** పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కోల్‌బెల్ట్ రహదారిపై సీపీఐ ఆధ్వర్యంలో సిలిండర్లతో నిరసన తెలిపారు. నాయకులు సుదర్శన్, సత్యనారాయణ, దుర్గరాజ్, వెంకన్న, పౌల్, మల్లయ్య, దినేష్, వజ్ర ఉన్నారు. బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రెండో రోజు పాలచెట్లు వద్ద రోడ్డుపై బైఠాయించి కట్టెల పొయ్యిపై వంట చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభాకర్, రవీందర్, సంపత్, సూరిబాబు, రజిత, నిరోష, రేఖ ఉన్నారు.

**చెన్నూర్‌రూరల్:** కిష్టంపేటలోని బస్టాప్ వద్ద చెన్నూర్, మంచిర్యాల ప్రధాన రహదారిపై బీఆర్‌ఎస్ నాయకులు బైఠాయించారు. సిలిండర్, కట్టెల పొయ్యిపై వంట చేసి నిరసన తెలిపారు. ఎంపీపీ బాపు, జెడ్పీటీసీ తిరుపతి, సర్పంచ్ రాకేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్, చెన్నూర్ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**కోటపల్లి:** మండలంలోని పార్‌పల్లి వద్ద 63వ జాతీయ రహదారిపై ఎంపీపీ సురేఖ ఆధ్వర్యంలో నాయకులు రాస్తారోకో చేపట్టారు. అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. పీఏసీఎస్ చైర్మన్ సాంబగౌడ్, మండల అధ్యక్షుడు ఓదెలు, యూత్ అధ్యక్షుడు విద్యాసాగర్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

**జన్నారం:** మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. గంటపాటు ఖాళీ సిలిండర్లతో రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ఎంపీపీ సరోజన, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాజరాంరెడ్డి, వైస్ ఎంపీపీ వినయ్‌కుమార్, కోఆప్షన్ సభ్యు డు మున్వర్‌అలీఖాన్, సర్పంచులు గంగాధర్, తిరుపతి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జనార్దన్ పాల్గొన్నారు.

**లక్సెట్టిపేట:** పట్టణంలోని ఉత్కూరు చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్, చిన్నయ్య, డీసీఎంఎస్ అధ్యక్షుడు లింగయ్య పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్:** ఆర్‌కే1 కోల్‌బెల్ట్ రహదారిపై నిరసన చేపట్టారు. క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్, సమ్మయ్య పాల్గొన్నారు.

**బెల్లంపల్లి:** బెల్లంపల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. బజారు ఏరియా ప్రాంతంలో సామూహికంగా తరలివచ్చి రాస్తారోకో నిర్వహించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. అనంతరం వన్‌టౌన్ అడిషనల్ ఎస్సై రాములు సిబ్బందితో వచ్చి రాస్తారోకోను విరమింపజేశారు. చంద్రశేఖర్, చిప్ప నర్సయ్య, ఉపేందర్, రాజమౌళి, బాపు, మాణిక్యం, లక్ష్మీనారాయణ, ఎల్తూరి శంకర్, శంకర్, శంకర్‌గౌడ్, స్వామిదాసు, రాజేశ్ పాల్గొన్నారు.

**జైపూర్:** మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండల అధ్యక్షుడు బల్మూరి అరవిందరావు, ఆధ్వర్యంలో నల్ల జెండాలు, ప్లకార్డులతో కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**తాండూర్:** తాండూర్ ఐబీ వద్ద బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివచ్చి రాస్తారోకో చేశారు. అనంతరం రోడ్డుపై కట్టెల పొయ్యితో వంట చేస్తూ నిరసన తెలిపారు. ఎంపీపీ ప్రణయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు బానయ్య, సర్పంచులు నవీన్, శంకరమ్మ పాల్గొన్నారు. మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. దాగం రాజారాం పాల్గొన్నారు.

**కాసిపేట:** బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కాసిపేట ప్రధాన రోడ్డుపై రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఖాళీ సిలిండర్లు, కట్టెల పొయ్యితో ఆందోళన చేపట్టారు. మండల అధ్యక్షుడు రమణరెడ్డి, జెడ్పీటీసీ చంద్రయ్య, మాజీ జెడ్పీటీసీ రౌతు సత్తయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



జైపూర్: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



చెన్నూర్‌లో..



జన్నారం: రాస్తారోకో చేస్తున్న నాయకులు



కాసిపేటలో..



హాజీపూర్‌లో..



రామకృష్ణాపూర్: నిరసన తెలుపుతున్న నాయకులు



సీసీసీ కార్నర్ వద్ద ..



దండేపల్లి మండలం మేదరిపేటలో..



లక్సెట్టిపేట: రాస్తారోకో చేస్తున్న నాయకులు



బెల్లంపల్లి: రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులు



కిష్టంపేట వద్ద..



పార్‌పెల్లి వద్ద 63వ జాతీయ రహదారిపై..



మందమర్రిలో సీపీఐ నాయకుల నిరసన

### కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



స్టోర్స్ అధికారి పైడేశ్వర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

**మందమర్రిరూరల్:** సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏరియా స్టోర్స్ అధికారి పైడేశ్వర్‌కు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకుడు జాఫర్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతినెల 8 లోపు వేతనాలు చెల్లించాలని, సీఎంపీఎఫ్ చిట్టీలు పంపిణీ చేయాలని కోరారు. సాయికుమార్, నరేశ్, రమేశ్, షరీఫ్, రాజారాం, స్వామి, కుమార్ ఉన్నారు.

### సరస్వతి కాలువ ద్వారా సాగునీరందించాలి

**లక్సెట్టిపేట:** సరస్వతి కాలువ ద్వారా మంచిర్యాల నియోజకవర్గ రైతులకు సాగు నీరందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ పనుల టెండర్‌లో ఎంఎస్ పైపులు వాడాల్సి ఉన్నా కాంగ్రెస్ నాయకులు మేఘా కంపెనీతో కుమ్మక్కై జీఆర్‌ఈ పైపులు వాడారని ఆరోపించారు. లిఫ్ట్ నిర్మాణం పూర్తయినప్పటి నుంచి ఇప్పటివరకు పైపులు పగిలిపోయిందన్నారు. అసెంబ్లీ సాక్షిగా గూడెం పైపులు మారుస్తామని మంత్రి హరీశ్‌రావు చెప్పి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి పూర్తి చేయలేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు పరిహారం అందించాలన్నారు. నాయకులు హరిగోపాల్, హేమంతరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, మధు, గంగన్న, శివశంకర్, సతీశ్, శ్రీరాం, సత్తయ్య, రవిగౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

### సామూహిక సీమంతాలు

**భీమారం:** మండలంలోని బూర్గుపల్లిలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. వారికి పూలు, పండ్లు గాజులు, దుస్తులు అందజేశారు. జెడ్పీటీసీ బుక్యా తిరుమల, సర్పంచ్ వడ్లకొండ రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిత పాల్గొన్నారు. కాగా, చిన్నపిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

### సీసీరోడ్డు పనులు ప్రారంభం

**చెన్నూర్‌రూరల్:** కిష్టంపేటలోని 3వ వార్డులో రూ.2 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ బుర్ర రాకేశ్‌గౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, వార్డు సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### 6న మండల సమావేశం

**చెన్నూర్‌రూరల్:** చెన్నూర్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 6న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టి.శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో సకాలంలో రావాలని సూచించారు.

# తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలి

- ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి:** తల్లిదండ్రుల ఆశలను విద్యార్థులు నెరవేర్చాలని ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల శుక్రవారం ఫేర్‌వెల్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. పిల్లల బాగా చదివి ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా పాటలపై నృత్యాలు చేసి అలరించారు. డీఐఈవో శైలజ, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్, బాలుర కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, ఎంపీపీ శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**పబ్బతి ఆంజనేయస్వామి గుడి భూమిపూజ**

బెల్లంపల్లి మండలం బుధాకుర్దు గ్రామంలో శ్రీపబ్బతి ఆంజనేయస్వామి గుడి పున:నిర్మాణానికి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య భూమి పూజ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, సర్పంచ్ వేముల వెంకటేశ్, ఆలయ కమిటీ సభ్యులు మల్లేశ్, బత్తుల రవి, సత్తయ్య, రాజేశం, మురళి, శేఖర్ పాల్గొన్నారు.

### కళాశాలలో ఫేర్‌వెల్ డే

**మంచిర్యాలఅర్బన్:** మంచిర్యాల వొకేషనల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు పలువురిని అలరించాయి. అనంతరం కళాశాల చైర్మన్ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలన్నారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి, అధ్యాపకులు సుధారాణి, స్వప్న, జ్యోష్ణ, అరుంధతి, రాకేశ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

- మంచిర్యాల కేజీబీవీలో ఫేర్‌వెల్ డే సందర్భంగా విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఎస్‌వో స్వప్న అన్నారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



వొకేషనల్ కళాశాలలో విద్యార్థినుల నృత్యాలు

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**మంచిర్యాలటౌన్:** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో మహిళల పాత్ర ఎంతో ఉందని మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని పాతమంచిర్యాల సాయిబాబ గుడి ఆవరణలో శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆటల పోటీలను ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి సునీత, డీసీసీబీ డైరెక్టర్ ఎర్రం తిరుపతి, మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్ పాల్గొన్నారు.

**చెన్నూర్:** పట్టణంలోని నాయీబ్రాహ్మణ వీధి, పద్మనగర్ కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు కనీష్‌ఫాతిమా, స్రవంతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. కొందరు మహిళలు మాతృమూర్తి బొమ్మలను ముగ్గుల రూపంలో వేశారు. 6వ వార్డు కౌన్సిలర్ శరణ్య పాల్గొన్నారు.

**మందమర్రిరూరల్:** మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని మందమర్రి సేవ సమితి ఏరియా అధ్యక్షురాలు, జీఎం సతీమణి లక్ష్మీ శ్రీనివాస్ తెలిపారు. ఇల్లందు క్లబ్ ఆవరణలో పోటీలను ప్రారంభించారు. సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన వారికి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జీఎం బహుమతుల ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. సీనియర్ పీవో మైత్రేయ బంధు, లేడీస్ క్లబ్ సభ్యులు నిమ్మి జాన్ ఆనంద్, సుజాత శ్యాంసుందర్, సుమ విజయ్‌కుమార్, కమ్యూనికేషన్, సేవ సమితి సభ్యులు తిరుపతి, నెల్సన్, సంపత్ ఉన్నారు.



పోటీల ప్రారంభోత్సవంలో చైర్మన్ రాజయ్య

## సంక్షిప్త వార్తలు

**కంటి వెలుగు శిబిరం ప్రారంభం**

**తాండూర్:** తాండూర్ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ పూదరి నవీన్ కుమార్ ప్రారంభించారు. ఎంపీపీ ప్రణయ్‌కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు సాలిగామ బానయ్య, ఎంపీటీసీలు పెర్క రజిత, సిరంగి శంకర్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**5న ప్రజాస్వామిక వాదుల సదస్సు**

**పాతమంచిర్యాల/బెల్లంపల్లి:** జిల్లా కేంద్రంలోని చార్వాక ట్రస్టు భవనంలో ఈనెల 5 ప్రజాస్వామిక వాదుల సదస్సు(వెంటిలేటర్‌పై ప్రజాస్వామ్యం అనే అంశం) నిర్వహించనున్నట్లు సామాజిక కార్యకర్త శ్రీమన్నారాయణ, ప్రజా కళామండలి జిల్లా కన్వీనర్ ఆడెపు సమ్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది నిరూప్, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, తెలంగాణ సోషల్ మీడియా ఫోరం అధ్యక్షుడు కరుణాకర్ దేశాయి హాజరవుతారని పేర్కొన్నారు.

**అభ్యంతరాల స్వీకరణ గడువు పొడిగింపు**

రామకృష్ణాపూర్: డబుల్ బెడ్రూం ఇళ్ల పథకంలో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఉంచిన జాబితాపై ఏవైన అభ్యంతరాలు ఉంటే ఈనెల 6లోగా తమకు తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ గడువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**అంబేద్కర్ నాటక ప్రదర్శన**

**కాసిపేట:** సోమగూడం వారసంతలో గురువారం రాత్రి అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారు సంఘం శరణం గచ్చామిలో భాగంగా అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన నిర్వహించారు. బీఆర్ అంబేద్కర్ జీవితం, ఆశయం, లక్ష్యాలపై కళాకారులు చేసిన ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. సర్పంచులు శంకర్, వేముల కృష్ణ, ప్రమీల గౌడ్, సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, నాయకులు దాగం మల్లేశ్, బన్న లక్ష్మణ్‌దాస్ పాల్గొన్నారు.

**ఆలయ నిర్మాణానికి రూ.లక్ష అందజేత**

**మందమర్రిరూరల్:** ఆదిల్‌పేటలో హనుమాన్ ఆలయ నిర్మాణ కోసం భీమారం మండల కేంద్రానికి చెందిన చెరుకు సరోత్తంరెడ్డి రూ.లక్ష నగదును ఉప సర్పంచ్ శ్రీనివాస్‌కు శుక్రవారం అందజేశారు. ధర్మయ్య, రామ్‌చందర్, భీమ్‌రావు, మల్లేశ్, రాజు ఉన్నారు.

**ఆలయ ప్రధాన ద్వార ఏర్పాటుకు పూజ**

**మంచిర్యాలరూరల్(హాజీపూర్):** నంనూర్‌లో నిర్మాణం చేపడుతున్న హనుమాన్ ఆలయానికి సంబంధించి ప్రధాన ద్వారం ఏర్పాటు చేసేందుకు గాను శుక్రవారం పూజలు నిర్వహించారు. సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ బాలరాజు, మాజీ సర్పంచ్ లచ్చన్న పాల్గొన్నారు.

**ఏడు గంటలకే విధుల్లో చేరాలి**

**వేమనపల్లి:** గ్రామ పంచాయతీ, శానిటేషన్ సిబ్బంది ప్రతి పంచాయతీలో 7 గంటలకే విధుల్లో చేరాలని ఎంపీవో బాపురావు అన్నారు. సూరారంలో శుక్రవారం మొబైల్‌యాప్ ద్వారా తనిఖీలు నిర్వహించారు. సర్పంచ్ రమేశ్, కార్యదర్శి వెంకటేశ్ ఉన్నారు.

**పోస్టర్ ఆవిష్కరణ**

**వేమనపల్లి/జన్నారం:** బెల్లంపల్లిలో ఈనెల 5న నిర్వహించే ఊరు మనదిరా గూడ అంజన్న యాదిలో పోరు పాటల నీరాజనం మహాసభను పోస్టర్‌ను సీపీఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్ మండలకేంద్రంలో, సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఖలెందర్ అలీఖాన్ జన్నారంలో ఆవిష్కరించారు. ఈ మహాసభకు ప్రజాగాయకుడు గద్దర్, ఆర్.నారాయణమూర్తి, వందేమాతరం శ్రీనివాస్, గోరటి వెంకన్న, జయరాజ్, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణతోపాటు మందకృష్ణ, కోదండరాంలు హాజరవుతారని పేర్కొన్నారు. నాయకులు దాసరి తిరుపతి, కన్వీనర్ విజయ్, జిల్లా సమితి సభ్యుడు పోచన్న, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి సరస్వతి, రమణరెడ్డి, రాజేశ్వరి, పురుషోత్తం, శంకర్, మహేష్, శేఖర్ పాల్గొన్నారు.

**బెటాలియన్ మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూత**

**మంచిర్యాలరూరల్(హాజీపూర్):** గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్ మృతి చెందగా బాధిత కుటుంబాలకు శుక్రవారం బెటాలియన్ ఆర్థిక చేయూత అందించింది. కానిస్టేబుల్ ఎస్.కిరణ్ కుటుంబానికి గ్రూపు వ్యక్తిగత ప్రమాద బీమా పథకం కింద రూ.5 లక్షల పరిహారం డీడీని అతని భార్య తులాల భాయికి అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ పి.రాజ్‌కుమార్ కుటుంబానికి కార్పస్ ఎయిడ్, వితంతు పథకం కింద మంజూరైన రూ. 50 వేల డీడీని ఆయన భార్య పి.విజయలక్ష్మికి అందించారు. ఇన్‌చార్జి కమాండెంట్ ఎం.ఐ.సురేశ్, అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్ చౌహాన్, ఏవో పి.ఉమేశ్‌కుమార్, సూపరింటెండెంట్ మహ్మద్ కలీముద్దీన్ పాల్గొన్నారు.

**8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

**శ్రీరాంపూర్:** ఈనెల 8న అంతర్జాయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీరాంపూర్ ఏరియా సేవా అధ్యక్షురాలు రాధాకుమారి తెలిపారు. శుక్రవారం ఆమె నస్పూర్ కాలనీలోని సేవా భవన్‌లో సేవా సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రగతి మైదానంలోని సీఈఆర్ క్లబ్‌లో ఉదయం 9 గంటలకు ఈ వేడుకలు ప్రారంభం అవుతాయన్నారు. సేవా సెక్రెటరీ కొట్టి జ్యోతి, సభ్యులు శారద, తిరుమల పాల్గొన్నారు.

**వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన**

**కోటపల్లి:** ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బావన్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ, ఆవశ్యకతపై బీట్ ఆఫీసర్ ఆశోక్ శుక్రవారం అవగాహన కల్పించారు. అనంతరం వారితో వన్యప్రాణల సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. హెచ్‌ఎం బుచ్చన్న ఉన్నారు.

### ఈజీఎస్ సాంకేతిక సమస్యలపై సమీక్ష

**మంచిర్యాలరూరల్(హాజీపూర్):** ఈజీఎస్‌లో నిరంతరం తలెత్తే సాంకేతిక సమస్యలపై శుక్రవారం గుడిపేటలోని రైతువేదికలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం డీఆర్‌డీఓ బి.శేషాద్రి మాట్లాడారు. ఈజీఎస్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే పనులను అంచనా వేయడంతోపాటు ఆ పనులను నాణ్యతతో చేయడం వంటి వాటిపై వివరించారు. తర్వాత ఆ పనులకు మార్కింగ్ ఇవ్వడం మొదలు పనుల రికార్డింగ్ చేయడం వరకు తదితర అంశాలపై అందరూ నిర్వహించే బాధ్యతలపై వివరిస్తూ రీఫ్రెష్ ట్రెనింగ్ ఇచ్చారు. డీఆర్‌డీఓ రీజినల్ క్వాలిటీ కంట్రోల్ అధికారి సత్తయ్య, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి చంద్రశేఖర్, ఐఈసీ కోఆర్డినేటర్ సదానందం, ఈజీఎస్ ఏపీవో మల్లయ్య, ఈసీలు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.